## వైభవం అక్షరాలతోవ వార్షికోత్సవం

- కథల, కవితల విజేతలకు పురస్కారాల ప్రదానం
- విజేతల రచనల సంపుటి ఆవిష్కరణ

4





# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 10 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# మా సత్తా చూపిస్తాం...

- కుల గణన సర్వేలో మున్నూరు కాపులకు అన్యాయం...
- త్వరలో పది లక్షల మందితో సభ పెడతాం...
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఫైర్





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వేలో తమ సామాజిక వర్గం జనసంఖ్యను తక్కువ చేసి చూపడాన్ని మున్నూరుకాపులు తీవ్రంగా ఖండించారు. జనాభాలో అత్యధికులుగా ఉన్న తమను తక్కువ చేసి చూపి ప్రభుత్వం అవమానించిందని, అగౌరవపర్చిందని, అణచివేతకు పాల్పడుతుందని మున్నూరుకాపు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా జరిపించిన సర్వేకు వ్యతిరేకంగా హైదరాబాద్ నగరంలో 10లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించాలని మున్నూరుకాపు ప్రముఖులు నిర్ణయించారు. మున్నూరుకాపు అపెక్స్ కౌన్సిల్ పిలుపు మేరకు"కులగణన ఫలితాలు-జరిగిన తప్పిదాలు"అనే అంశంపై మున్నూరుకాపు ప్రముఖులు సికింద్రాబాద్ సిక్కు విలేజ్ వీ హెచ్ అర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ కోవా లక్ష్మణ్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితర ప్రముఖులు ఈ కులగణన సర్వేను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే

మిగతా 2లో..

## ప్రతిభాపాటవ పరీక్ష జయప్రదం చేయండి

- మండలస్థాయి పరీక్ష 12కు వాయిదా
- డిసిఇబి కార్యదర్శి నారాయణ

5




## గ్రామీణ వైద్యుల సమస్యలపై శాసనమండలి చర్చిస్తా...

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
- వైద్య పథకాలలో గ్రామీణ వైద్యులను
- భాగస్వాములు చేయాలి...

జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు విజ్ఞప్తి..

3





## వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాలుపరిశీలన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సీ డిడి కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఖమ్మం లోని ఎస్సీ కళాశాల బాలుర ఏ వసతి గృహంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాన్ని డీడీ పరిశీ లించారు. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ ప్రతిపాదనలతో జిల్లాలోని 52 ఎస్సీ వసతి గృహాల్లో ఈ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఖమ్మం లోనీ రెండు వసతి గృహాల్లో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని, గంటకు 50 లీటర్ల మంచి నీరు యంత్రం ద్వారా ప్యూరిఫై అయి వస్తుందని తెలిపారు. ఈ వారం రోజుల్లో జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక్కో యంత్రం కోసం రూ.10 వేలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## తలసేమియా చిన్నారులకు విద్యార్థుల రక్తదానం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రక్తం కొరతతో తలసేమియా చిన్నారులు ఇబ్బందులు పడుతుండడంతో ఎస్సీ వసతిగృహ విద్యార్థులు రక్తదానం చేశారు. ఖమ్మంలోని ఎస్సీ సంక్షేమశాఖ కళాశాల బాలుర (బీ) వసతిగృహ విద్యార్థులు ఆదివారం రితన్య ఆసుపత్రిలో గల తలసేమియా డేకేర్ సెంటర్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్సీడీడీ కస్తాల సత్యనారాయణ అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుంటున్నారని అన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత ఉందన్న విషయం తెలిసి విద్యార్థులను ప్రోత్సహించి రక్తదానం చేయించామని తెలిపారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయడం ద్వారా తలసేమియా చిన్నారుల జీవితాలను కాపాడడంతో పాటు ప్రమాదాల్లో గాయపడిన వారికి, అత్యవస చికిత్సల్లో రక్తం అవసరమైన వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత రాకుండా సమాజం వారికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచందర్, వసతిగృహ సంక్షేమాధికారి సత్తార్, సంస్థ సభ్యులు ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మా సత్తా చూపిస్తాం...

(మొదటిపేజీ తరువాయి..)

రీసర్వే జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి సంజయ్ మాట్లాడుతూ, మున్నూరుకాపు సామాజిక వర్గం రాష్ట్రంలో అత్యధికులుగా ఉన్నందునే బీజేపీ, కాంగ్రెస్ లు రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పలుమార్లు మున్నూరుకాపు నాయకులను నియమించడం జరిగిందన్నారు. ఈ సభకు ముందు మున్నూరుకాపులను కార్యోన్ముఖులను చేసేందుకు, మరింత ఉత్సాహాన్ని నింపేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ తర్వాత మనకు నష్టం చేయాలని చూసిన పాలకులకు దడ పుట్టేలా 10లక్షల మందితో భారీ బహిరంగ సభ జరుపుదామన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, సందర్భం వచ్చినప్పుడల్లా మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగుతూ పాలకులపై వత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మన జనాభా తక్కువ చేసి చూపిన ఈ కులగణనను అంగీకరించే ప్రసక్తే లేదని, వెంటనే రీ సర్వేకు ముక్తకంఠంతో డిమాండ్ చేద్దామన్నారు. రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపు మరింత సంఘటితమై శక్తిని నిరూపించే సమయం వచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, మున్నూరుకాపు కులం పుట్టినందుకు మనమందరం కూడా గర్వపడుదామన్నారు. బలవంతుడిని బలహీనపర్చే, రాజకీయ ఎదుగుదలను అడ్డుకునడంలో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పాలకుల కుట్రలు, కుయుక్తులను చేధించుకుంటూ రాజ్యాధికారం సాధించుకునే దిశగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుదామన్నారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ఇది మంచి సమావేశం, రాజకీయాలకు అతీతంగా మనమందరం ఒకే వేదికపైకి రావడం సంతోషదాయకం అన్నారు. ఇది రేవంత్ రెడ్డిని తల్చుకునే సందర్భమన్నారు. రేవంత్ మనకు నష్టం చేసేందుకు, కష్టం కలిగించేందుకు కుట్రకు దిగితే, మన ఐక్యతను, చైతన్యాన్ని దేశానికి చాటి చెప్పేందుకు సంసిద్ధం అవుతున్నామన్నారు. కులమే మనకు ప్రధానం, దాని బాగు, ప్రయోజనాలే మనందరికి ముఖ్యమని చెప్పారు. మనలో ఉన్న ఐక్యత, చైతన్యం, క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్షాదక్షతలను చూసే మొదట నాకు,ఆ తర్వాత డాక్టర్ లక్ష్మణ్ కు పదవులు వచ్చాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. సమావేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్ మాట్లాడుతూ, మన జనాభాను తక్కువ చేసి చూపడం సహించలేని తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇందుకు నిరసనగా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్నూరుకాపు సంఘం యువత అధ్యక్షుడు బండి సంజీవ్ మాట్లాడుతూ, మన జనాభాను తగ్గించి వెల్లడించిన సర్వే నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు. ఈ కులగణన నివేదికను తీవ్రంగా వ్యతిరేకిస్తూ జిల్లా,మండల కేంద్రాలలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను తగులబెట్టి మన సంఘటిత శక్తిని నిరూపిద్దామని మున్నూరుకాపు మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క చెప్పారు. ఈ సందర్భంగా "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు", వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి", ""పోరాడుదాం పోరాడుదాం మన న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుదాం", "జరిపించాలి జరిపించాలి కులగణన తప్పులతడకగా ఉన్నందు న, దీనిని రద్దుపర్చి రీసర్వే జరిపించాలి" అంటూ ముక్తకంఠంతో నినదించారు. సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ,మన జనాభాను తగ్గించి చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయమైన వాటా సాధనకు మహోద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని, భారీ బహిరంగ సభ జరుపుదామన్నారు. సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న,మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,నన్నపనేని నరేందర్,సోమారపు సత్యనారాయణ,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీ.ప్రకాష్, రౌతు కనకయ్య,సుంకర బాలకిషన్,కొత్త లక్ష్మణ్, తెలంగాణ విఠల్,ఎడ్ల రవి, ఉగ్గే శ్రీనివాస్, పిడికిలి రాజు,దుర్గం రవీందర్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, ఊసా రఘు, లవంగాల అనిల్, జైపాల్ రెడ్డి,పర్వతం సతీష్,పర్వతం వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య విలేకరులతో మాట్లాడుతూ తదుపరి కార్యాచరణను ప్రకటించారు.కులగణన బోగస్ సర్వేను నిరసిస్తూ జిల్లా,మండల కేంద్రాలలో ఆందోళనలు చేపట్టి కలెక్టర్లు, తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు.అలాగే, ప్రభుత్వ దిష్టిబొమ్మలను తగులబెడుతామని, ఎమ్మెల్యేలను కలిసి వెంటనే కులగణన రీసర్వే జరిపించాలని డిమాండ్ చేస్తామని వివరించారు.

## మంచి కార్యక్రమాలతో సంఘానికి మరింత పేరు తేవాలి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కమ్మ మహాజన సంఘం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతపరచాలని, మంచి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సంఘానికి మరింత పేరు తేవాలని ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం నూతన కమిటీ ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం కమ్మ సంఘానికి దేశంలోనే మంచి పేరు ఉందని, సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టడం ద్వారా దానిని విశ్వ వ్యాప్తం చేయాలన్నారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండేలా సంఘం పనిచేయాలని చెప్పారు. సంఘానికి



అనుబంధంగా వున్నా హాస్టల్ ను అభివృద్ధి పరచాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు సంఘ పెద్దలైన గరికపాటి వెంకటేశ్వరరావు, నెల్లూరి చంద్రయ్య, మిక్కిలినేని నరేందర్, మందడపు సుధాకర్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల తదితరులను కలిశారు. ఈ సందర్భంగా వారు సంఘ నూతన కమిటీని అభినందించి, నూతన కమిటీ తీసుకోవాల్సిన కార్యక్రమంలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరావు, కో ఆప్షన్ సభ్యులు బండి రవి కుమార్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై శాసనమండలి చర్చిస్తా...

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
- వైద్య పథకాలలో గ్రామీణ వైద్యులను
- భాగస్వాములు చేయాలి... జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు విజ్ఞప్తి..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాత్రనక పగలనక మారుమూల ప్రాంతాల ప్రజలకు గ్రామీణ వైద్యుల గుర్తింపు విషయంపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తానని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గ్రామీణ వైద్యులకు హామీ ఇచ్చారు. సేవా భావంతో వైద్యం చేసే గ్రామీణవైద్యుల సమస్యలను పాలకులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఖమ్మం బైపాస్ రోడ్డులోని క్రిష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా వ్యవహరించినవారు. వ్యవహరిస్తున్నవారు సైతం గ్రామీణ వైద్యుల దగ్గరే





వైద్యం చేయించుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలతో మమేకమై ఇంటికే వచ్చి వైద్య చేసే గ్రామీణ వైద్యులసమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. తమ సమస్యల సాధనకోసం కషిచేస్తున్న గ్రామీణ వైద్యులకు తమ అండదండలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులపై గాయకుడు అజయ్ పాడిన పాటల సీడీని, గ్రామీణ వైద్యుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, బెల్లంకొండ మోహన్, వెంకటనారాయణ, శంకర్, లెక్కల నగేష్, రవిందర్, న్యాయవాది మేకల సుగుణారావు, టీఆర్ ఎస్ నాయకులు బెల్లం వేణు, డాక్టర్. పరుచూరి వెంకటేశ్వర్లు, డాక్టర్ హర్షిత, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎ.వెంకటచారీ, ఎన్ మణికుమార్, జి. వెంకటరామయ్య, ఎన్. సుదర్శన్, ఐ.నాగరారు, బి.వెంకటేశ్వర్లు, టి.రాము, కె.రాములు, బి.క్రిష్ణమూర్తి, ఎల్.శ్రీనివాసరావు, దొడ్డ పౌల్ రాజు, టి.జోషఫ్, ఎస్కే.వలి, బి.బాష్కర్, వెంకటరమణ, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యులు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలను వారు ప్రత్యేకించి అభినందించారు. గ్రామీణ వైద్యులను ఒకే వేదికపై చేర్చి, వారి ప్రయోజనాల కోసం పాటుపడుతున్న ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘానికి, సంఘం సభ్యులకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమ్మెకైనా వెనుకాడం

- ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీజీఎస్ఆర్టిసి ఖమ్మం డిపో జేఏసీ ఆధ్వర్యంలో తేదీ 9 ఫిబ్రవరి 2025 ఉదయం 5 గంటలకు గేట్ మీటింగ్ ను ఖమ్మం డిపో జేఏసీ చైర్మన్ బేతంపుడి బుచ్చిబాబు అధ్యక్షతన నిర్వహించినారు. ఈ మీటింగ్ ఉద్దేశించి ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ మాట్లాడుతూ తేదీ 27 జనవరి 2025న రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని. సమ్మె నోటీసుపై ప్రభుత్వ,యాజమాన్యాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయవలసి వస్తుందని తెలియజేస్తూ కార్మిక శాఖ తేదీ 10 ఫిబ్రవరి 2025 న సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ కార్మిక శాఖ అంజయ్య భవన్ కు చర్చలకు పిలిచినారని, ఈ చర్చలలో యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకొనకపోతే సమ్మె చేయటానికి వెనకాడ బోమని తెలియజేసినారు.



ఆర్టీసీలో ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణ వెంటనే అమలు చేసి వాటి ఎరియర్స్ తో పాటు 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్ లను పెంచి ఆరియర్స్ ను చెల్లించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు ఇవ్వాలని, జేబీఎం సంస్థ ద్వారా ఎలక్ట్రికల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయాలని కోరినారు. బ్రెడ్ విన్నర్ స్కీంలో ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని, గత పది సంవత్సరాలుగా అన్యాయంగా సస్పెండ్,రిమూవ్ అయిన కార్మికుల ందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, ఇప్పటి వరకు రిటైర్ అయినటువంటి కార్మికులకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, అన్ని కేటగిరీల ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్త బస్సులను కొనుగోలు చేసి అన్ని రకాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, సీసీఎస్, ఎస్ ఆర్ బీ ఎస్, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అయ్యర్ పెన్షన్ లో వస్తున్న ఇబ్బందులను తొలగి ంచాలని, తదితర ఇరవై ఒక్క డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఖమ్మం డిపో ఉద్యో గులు కార్మికులందరూ జేఏసీ ఏ రోజు సమ్మె చేయమని పిలిపించిన సమ్మె చేయటానికి సిద్ధంగా ఉండాలని కోరినారు. ఈ సందర్భంగా కార్మికులందరూ సమ్మె చేయడానికి సిద్ధమని తెలియజేసినారు. ఈ గేట్ మీటింగ్‌లో జేఏసీ నాయకులు గుడిబోయిన శ్రీనివాసరావు,దామాల లాజర్, పెద్దిపాక వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, రామకృష్ణ,సత్యవతి వివిధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# సూపర్ ఫాస్ట్ రైల్‌కు హాల్టింగ్ కల్పించండి సార్...

**ఎంపీ వద్దిరాజుకు గార్ల వాసుల విజ్ఞప్తి**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా గార్లకు చెందిన పలువురు కలిసి మణుగూరు-సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ రైలు ఇక ముందు కూడా తమ స్టేషన్ ఆగేలా చూడాలని కోరారు. ఎంపీ రవిచంద్రను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గార్ల మండల శాఖ మాజీ అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, మాజీ ఏంపీటీసీ శీలంశెట్టి రమేష్, నాయకులు బుడిగ మురళి,శ్రీరామ్ విజయ్ తదితరులు ఆదివారం మధ్యాహ్నం కలిసి



పుష్పగుచ్ఛ మిచ్చారు. ఈ సందర్భంగా వారు ప్రతిరోజు మణుగూరు- సికింద్రాబాద్ స్టేషన్స్ మధ్య ఏడాదిన్నరగా నడుస్తున్న సూపర్ ఫాస్ట్ రైలు ఇక ముందు కూడా గార్ల స్టేషన్ లో ఆగే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈనెల 15వతేదీ నుంచి సూపర్ ఫాస్ట్ రైలును గార్ల స్టేషన్ లో ఆపొద్దని సంబంధిత అధికారులు నిర్ణయించినట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఈ సూపర్ ఫాస్ట్ రైలు తమ మండలానికి చెందిన రైల్వే ప్రయాణికులకు చాలా సౌకర్యవంతంగా ఉందని,ఇది గార్ల స్టేషన్ లో ఆగనట్లయితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారి విజ్ఞప్తి పట్ల ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందించి రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి రైలు ఇక ముందు కూడా ఆగే విధంగా చూస్తానని హామీనిచ్చారు.

## కేంద్ర బడ్జెట్‌లో కీలక రంగాలకు నిధులేవీ

- వ్యవసాయ, విద్య, ఆరోగ్య, సంక్షేమ రంగాలకు నిధులు పెంచాలి
- ఇందిర పార్క్ వద్ద మహా ధర్నా జయప్రదం చేయండి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఏన్కూరు, కెరటం న్యూస్**

కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగం తోపాటు విద్య, ఆరోగ్య సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలి అని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం ఏన్కూరు ప్రజా సంఘాల కార్యాలయంలోదొంతి బోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి అలోచన చేయలేదు అన్నారు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు గిట్టుబాటు ధరల చట్టబద్ధత, దేశవ్యాప్త రైతు రుణమాఫీ కోసం గత ఐదు సంవత్సరాలుగా రైతులు అనేక రూపాల్లో ఉద్యమం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు, మరో వైపు ఎరువులు సబ్సిడీ,పంట భీమా పథకాల కు కోత పెట్టి కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించేందుకు బడ్జెట్లో సానుకూల దృక్పథం కనిపిస్తుంది అన్నారు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు విద్య ఆరోగ్య రంగాలకు 10 శాతం నిధులు కేటాయింపులు చేయాలని కోరారు కేంద్ర బడ్జెట్ సవరణలు కోరుతూ మహాముని ధర్నా జయప్రదం కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా లక్ష్మా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఎమ్మెల్యే కొత్త ఆహ్వానం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కలిసి తన కుమార్తె కీర్తి వివాహానికి ఆహ్వానిస్తూ శుభలేఖను అందజేశారు. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి-మంజుల కూతురు కీర్తి పెళ్లి అల్లూరు మహేష్ రెడ్డి-రాధికల కుమారుడు నితీష్ తో మార్చి 6వతేదీ ఉదయం 9:51 గంటలకు మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో జరుగుతుంది. ఈ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఉదయం ఎంపీ రవిచంద్రను కలిసి శుభలేఖ ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు.

# బీఆర్ఎస్ ద్వారానే బీసీలకు సమున్నత గౌరవం..

- **ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**





స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్స్ అమలునకు చట్టబద్ధత కల్పించేందుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ఇందుకోసం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులం పార్లమెంట్ లోపల,బయట రాజీలేని పోరాటం చేస్తామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, తెలంగాణ ప్రభుత్వం రెండు కూడా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, చట్టసభలలో మహిళలకు, ఓబీసీలకు 33శాతం రిజర్వేషన్స్ ప్రవేశపెట్టాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కట్టుబడి ఉన్నారని... ఈ మేరకు అసెంబ్లీ తీర్మానాలు చేయడాన్ని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే నివేదిక తప్పులతడకగా ఉందని, రీసర్వే వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ప్రముఖులు, నాయకులు తెలంగాణ భవన్ లో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బీసీల పట్ల కడుపునిండా ప్రేమ, సముచిత గౌరవం ఉన్న ఇంటి పార్టీ బీఆర్ఎస్ ను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# ప్రతిభాపాటవ పరీక్ష జయప్రదం చేయండి



- **మండలస్థాయి పరీక్ష 12కు వాయిదా**
- **డిసిఇబి కార్యదర్శి నారాయణ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న పదవతరగతి ప్రతిభాపాటవ పరీక్ష ను జయప్రదం చేయాలని డిసి ఇబి కార్యదర్శి నారాయణ జిల్లాలోని మండల విద్యాధికారులను, ప్రధానోపాధ్యాయులను కోరారు. ఆదివారం సాయంత్రం రోటరినగర్ ఉన్నతపాఠశాలలో ప్రతిభా పాటవ పరీక్ష కార్య నిర్వాహక మండలి సమావేశం ట్రస్ట్ అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం ఉన్నందున మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ను ఈనెల 11 బదులుగా 12కు వాయిదా వేయటమైందని ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య తెలిపారు. సమావేశంలో ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, టి. సుబ్బారావు, పరిశరామమోహనరావు, యల్. వెంకట్రామిరెడ్డి, కనపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పుట్టెడు శోకంలో ఉన్న కుటుంబానికి ఎమ్మెల్సీ తాతా మధు ఓదార్పు

- **దుగ్యాల వీరస్వామిని పరామర్శించిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు**

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

కొణిజర్ల మండలం లో 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో దుగ్యాల వీరాస్వామి భార్య మంగమ్మ మరణించగా, మనస్తాపం చెంది అనారోగ్య పాలైన వీరాస్వామి ని కొణిజర్ల మండలం వాసు నర్సింగ్ హోమ్ నందు పరామర్శించి, వారి కుమారుడు కొణిజర్ల మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు హరీష్ కు అతని కుటుంబానికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ %ఙ% ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మండలం నాయకులు దేరంగుల బ్రహ్మం, కో ఆప్షన్ మెంబర్ మౌలానా, బోడపోతుల బాబు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారంలో సోషల్ మీడియా ప్రధానపాత్ర..

**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్**

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారం చేయడంలో ముందుండి పనిచేస్తుంది సోషల్ మీడియా అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గుమస్తాల సంఘంభవనం లో సోషల్ మీడియా – ప్రాధాన్యత అనే అంశంపై సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ క్లాస్ బోధించారు. ఈ స్టడీ సర్కిల్ కు సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హి మామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో భారత దేశంలో కొన్ని కోట్లమంది సెల్ ఫోన్ ద్వారా ట్విట్టర్ వాట్సాప్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ ఇలా అనేక మాధ్యమాల ద్వారా సోషల్ మీడియాను ప్రజలందరూ కూడా చాలా విషయాలను తెలుసుకుంటున్నారు.



ఈ సాధనాల ద్వారా  కొంతమంది ముఖ్యంగా బిజెపి ఆర్ఎస్ఎస్ అబద్ధపు ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తా ఉంది .వీటన్నిటిని కూడా మనం తిప్పి కొట్టాలి. చదువుకునే విద్యార్థులు కూడా చాలామంది సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోతా ఉన్నారు అలాగే సైబరు నేరాలలో కూడా ఇరుక్కుని పోతున్నారు చాలా సందర్భాలలో ఆన్లైన్ గేమ్ లాడుతూ యువత ఆత్మహత్యలకు కూడా పాల్పడతా ఉన్నారు కాబట్టి సోషల్ మీడియాలో మంచి చెడులను గ్రహించి మంచిని మాత్రమే తీసుకొని చెడు నీ పక్కకు నెట్టాలి అప్పుడే మనం జాగ్రత్తగా ఉంటాము. మనల్ని మనం కాపాడుకోగలుగుతాం లేని పక్షంలో జీవితాలు ఆగమైపోతాయి. అలాగే మన స్థానికంగా ఉండే దగ్గర ప్రజా సమస్యలను సెల్ఫోన్లో ద్వారా చిత్రీకరించి వాటిని అధికారులకు తెలియపరచేటట్లు మన పని విధానం ఉండాలని ఆయన అన్నారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పత్తిపాక నాగ సులోచన, 35 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం డివిజన్ నాయకులు ఎల్లంపల్లి వెంకట్రావు, వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, సిపిఎం త్రి టౌన్ నాయకులు షేక్ బాబు, యర్రా మల్లికార్జున్ ,రంగు హనుమంతచారి, షేక్ మస్తాన్, మహిళా సంఘం త్రి టౌన్ అధ్యక్షురాలు బండారు సునీత, షేక్ అమీనా, గౌరబోయిన లక్ష్మి, పద్మ, మద్ది శ్రీను, డుంగ్రొతు శంకర్, ఎడవల్లి నరసింహారావు, షేక్ దాదే సాహెబ్, పున్నయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.